సాక్షి 24|7 తూర్పుగోదావరి
గురువారం 15-8-2019
EAST GODAVARI
గరిష్ఠం 33.0 / కనిష్ఠం 26.0

# పరిశోధనను ప్రోత్సహించాలి

- విద్యాశాఖ మంత్రి సురేష్
- ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం



జేఎన్‌టీయూకేలో డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్, పక్కన మరో మంత్రి విశ్వరూప్, ప్రభుత్వ విప్ రాజా, ఎంపీ గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి, వీసీ రామలింగరాజు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఇన్నోవేషన్ సెంటర్ల ద్వారా పరిశోధన ప్రోత్సహించాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి ఆదిమూలం సురేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జేఎన్‌టీయూకేలో హాస్టల్ భవనాలు, రీసెర్చ్ ఇన్నోవేషన్ సెంటర్ బిల్డింగ్, స్కిల్ డెవలప్‌మెంట్, సీమెన్ వర్క్‌షాపు సెంటర్లను ప్రారంభించారు. ముందుగా వర్సిటీ అవరణలో ఉన్న దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి మంత్రి సురేష్‌తో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వర్సిటీల్లో 1:2:4 నిష్పత్తిని పాటించి పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఉన్నత విద్యను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం రెగ్యులేటరీ కమిషన్ నియమించిందని, ఈ కమిషన్ కళాశాలలను పర్యవేక్షించి రుసుములను నియంత్రిస్తుందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొదింపజేయడానికి ప్రతి పార్లమెంట్ పరిధిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని విద్యాశాఖమంత్రి సురేష్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేను గ్రేడ్ బీ ప్లస్ నుంచి ఏప్లస్ గ్రేడ్‌కు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. మంత్రి సురేష్‌ను జేఎన్‌టీయూకే టీచింగ్ అసోసియేషన్ సత్కరించింది. ప్రభుత్వ విప్ దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా), ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీలు ఐవీరావు, రాము సూర్యారావు, రిజిస్ట్రార్ సుబ్బారావు, డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ గోపాలకృష్ణ, ఫారిన్ వర్సిటీ డైరెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.